క్లుప్తంగా

బీజేపీ మండల ఎన్నికల కన్వీనర్‌గా శేఖర్



చెన్నారావుపేట: బీజేపీ మండల ఎన్నికల కన్వీనర్‌గా ఖాదర్‌పేట గ్రామానికి చెందిన దామెరుప్పుల శేఖర్‌ను నియమించినట్లు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతికుమార్ ఆదివారం తెలిపారు. బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆదేశాల మేరకు లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకొని మండల ఎన్నికల కన్వీనర్‌గా నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ కన్వీనర్‌గా నియమించినందుకు గంట రవికుమార్, హరిశంకర్, క్రాంతికుమార్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సైని కలిసిన నాయకులు



పర్వతగిరి: నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గుగులోతు వెంకన్ననాయక్‌ను ఆదివారం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి స్వీట్లు తినిపించారు. ఎస్సైని కలిసిన వారిలో బట్టు నగేష్, దబ్బెట కరుణాకర్, అనిల్, వీరన్న, భద్రు, నర్సింహా, సురేష్, ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

గీసుకొండ : గ్రేటర్ వరంగల్‌లోని 16వ డివిజన్ కీర్తినగర్ కాలనీ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడిగా మిత్తింటి సురేందర్, కార్యదర్శిగా బొల్లం మధు, కోశాధికారిగా టి. కమలాకర్, శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయ కమిటీ అధ్యక్షుడిగా కొడకండ్ల భద్రయ్య, కార్యదర్శిగా వజినేపల్లి శ్రీనివాస్, కోశాధికారిగా పుల్లూరి రమేష్ ఎన్నికయ్యారు. పురుషుల పరపతి సంఘం అధ్యక్షుడిగా దొడ్డ బాబూరావు, కార్యదర్శిగా అయిత ప్రవీణ్, కోశాధికారిగా తాటికొండ వీరభద్రయ్య, మహిళా పరపతి సంఘం అధ్యక్షురాలిగా పిపిరిశెట్టి లక్ష్మి, కార్యదర్శిగా కొడకండ్ల వరలక్ష్మి, కోశాధికారిగా పి.స్వరూప ఎన్నికైనట్లు సంఘం నాయకులు పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా దుబ్బాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలి



నర్సంపేట రూరల్ : ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ కాలుష్యాన్ని నివారించడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని కళాశాల ప్రిన్సిపాల్ వి.వాణి అన్నారు. మండలంలోని జయముఖి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో ఆదివారం నెహ్రూ యువ కేంద్రం, జయముఖి ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా స్వచ్ఛభారత్ మై భారత్ అనే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వాణి మాట్లాడుతూ విద్యార్థులతో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం అధికారి చింతల అన్వేష్, ఎన్ఎస్ఎస్ ఆర్గనైజర్ వెల్దండ సురేష్, వలంటీర్ రాజేందర్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

నవోదయకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక



నర్సంపేట రూరల్ : మండలంలోని మహేశ్వరం గ్రామ శివారులోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నవోదయ కేంద్ర విద్యాలయ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించారు. వారిని పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మరియా గొరేటి, ప్రిన్సిపాల్ సిస్టర్ జయప్రదలు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. నవోదయకు ఎంపికైన వారిలో జి.మనస్వి, జి.లక్ష్య, హరిహరన్ ఉన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, రమేష్, భవాని, వనజ, మంజుల, మురళి, శ్రీనివాస్, రవివర్మ, రియాజ్, సరిత పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

గూడూరు: మండలంలోని అయోధ్యపురం తోపాటు పలు గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన కొంతమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్న, కంకటి ముక్తీశ్వర్‌గౌడ్, రమేష్, ఎంపీటీసీ కత్తి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

- చర్చిల్లో ప్రార్థనలు చేసిన క్రైస్తవులు
- సందేశం ఇచ్చిన విచారణ గురువులు



రాయపర్తి : కొత్తూరులో ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు

చెన్నారావుపేట: మరణం గెలిచి తిరిగి లేచిన క్రీస్తును మానవాళి ధ్యానించాలని తిమ్మరాయినిపహాడ్ చర్చి విచారణ గురువులు యాగారెడ్డి, సీఎస్ఐ చర్చి సహోదర్ అన్నారు. మండలంలోని చెన్నారావుపేట, తిమ్మరాయినిపహాడ్, నంబర్‌వన్ కాలనీ, క్రీస్తునగర్, జల్లీ, గురిజాల, లింగగిరి, గ్రామాల్లోని చర్చిల్లో ఆదివారం ఈస్టర్(క్రీస్తు పునరుత్థాన) పండుగ ఆరాధనలు వైభవంగా జరుపుకున్నారు. భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రార్థనలు జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈస్టర్ సందేశాన్ని అందించారు. ఈస్టర్‌కు గుర్తుగా కోడిగుడ్లు, అరటి పండ్లు, ఖర్జూరాలు పంపిణీ చేశారు. ప్రార్థనలో స్త్రీల మైత్రి అధ్యక్షురాలు స్వప్న, వరంగల్ గ్రూప్ సెక్రటరీ ఆకుల అశోక్ గౌడ్, ప్రాస్టేట్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, ట్రెజరర్ బండారి భిక్షపతిగౌడ్, మిషన్ అండ్ ఇవాంజలిజం సెక్రటరి గట్ల రవీందర్, యూత్ సెక్రటరీ గట్ల హనోక్, స్త్రీల మైత్రి సెక్రటరీ గాండ్ల మంజుల, ట్రెజరర్ ఆకుల సుభాషిణి, పెద్దలు పాల్గొన్నారు.

నల్లబెల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ఈస్టర్ వేడుకలు క్రైస్తవులు ఆదివారం జరుపుకున్నారు. ఆయా చర్చిలో పాస్టర్లు ఉదయం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నల్లబెల్లిలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. సీఎస్ఐ చర్చిలో రెవరెండ్ ఈపీ ప్రసాద్ ఈస్టర్ సందేశాన్ని బోధించారు. కార్యక్రమంలో పాస్టేట్ సెక్రటరీ నాగెల్లి ప్రకాశ్, ఎంపీటీసీ జన్ను జయరావు, కనుకం నవీన్, పరికి రత్నం, కల్లెపల్లి రఘువరణ్, మనుగొండ ప్రసాద్, కొండి అశోక్, పాడేటి సాగర్, ఈదునూరి బుచ్చయ్య, పాల్గొన్నారు.

రాయపర్తి: మండల కేంద్రంతో పాటు మండలంలోని కొత్తూరు గ్రామంలో ఈస్టర్ వేడుకల్లో భాగంగా ఆదివారం క్రిస్టియన్లు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. కొత్తూరు బిలీవర్స్ చర్చిలో పాస్టర్ బి. జోసెఫ్ ఆధ్వర్యంలో ప్రార్థనా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో క్రిస్టియన్లు, గ్రామస్తులు భాస్కర్, సంతోష్‌కుమార్,రాజు, సాయిమల్లు, స్వామి, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట: మండలంలోని పలు చర్చిల్లో ఆదివారం ఈస్టర్ వేడుకలు జరుపుకున్నారు. చర్చిల్లో ప్రార్థనలు చేశారు. బాలబాలికతో కేక్‌లు కట్ చేయించి వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఫాస్టర్ సుమన్ మాట్లాడుతూ గుడ్‌ఫ్రైడే రోజున సిలువపై అసువులు బాసిన యేసు మూడో రోజు సమాధుల నుంచి తిరిగి లేచి భక్తులకు దర్శనమిచ్చాడన్నారు. క్రీస్తు పురుత్థానం చేసిన మహోన్నతమైన రోజు ఈస్టర్ అని క్రైస్తవులు పునరుత్థాన శక్తితో ఆత్మాత్మికంగా ప్రార్థనలు చేస్తారన్నారు. కార్యక్రమంలో అబ్రహం, ఏలియా, కర్ణాకర్, ప్రవీణ్, అంబేద్కర్, కుమారస్వామి పాల్గొన్నారు.



నల్లబెల్లి : సందేశం ఇస్తున్న ఈపీ ప్రసాద్



వర్ధన్నపేట: నల్లబెల్లిలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



చెన్నారావుపేట : సీఎస్ఐ చర్చిలో పాల్గొన్న క్రైస్తవులు



చెన్నారావుపేట : కోనాపురంలో రన్‌ఫర్ జీసస్ ర్యాలీ

విద్యార్థులు భావి భారతపౌరులుగా ఎదగాలి



చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

నర్సంపేట: విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భావి భారత పౌరులుగా ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని విజ్డమ్ స్కూల్లో శనివారం రాత్రి గ్రాడ్యుయేషన్ డే, వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సరస్వతీదేవి ఆశీస్సులతో చిన్నారులందరూ జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్య ద్వారానే సమాజం అభివృద్ధిని సాధిస్తుందన్నారు. విద్య గౌరవాన్ని పెంచుతుందని, ప్రతి ఒక్కరిని సమాజంలో అత్యున్నత స్థాయిలో నిలబెడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, డైరెక్టర్లు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మించుకున్న కాలనీవాసులు



వర్ధన్నపేట: మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యంతో పాటు ప్రజాప్రతినిధులు కనీస వసుతులపై పట్టించుకోకపోవడంతో కాలనీ వాసులే రెండు వార్డులను కలుపుకుని వీధిలో కల్వర్టు నిర్మించుకున్నారు. పట్టణంలోని ఒకటవ, రెండో వార్డులను కలుపుకునే వీధిలోని డ్రెయినేజీపై ఉన్న కల్వర్టు ధ్వంసం కావడంతో వాహన చోదకులు, పాదచారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులకు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోలేదు. దీంతో ఆదివారం కాలనీ వాసులు ముందుకువచ్చి యువకులు చందాలు వసూలు చేసుకుని కల్వర్టును నిర్మించుకున్నారు. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు తమ నిర్లక్ష్యాన్ని వదిలి అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

అధ్యక్షులకు నియామకపత్రాల అందజేత



నియామక పత్రాలను అందజేస్తున్న శేఖర్‌రావు

వర్ధన్నపేట: వర్ధన్నపేట, పర్వతగిరి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులుగా ఎద్దు సత్యనారాయణ, జాటోతు శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా నకిరకంటి మోహన్‌గౌడ్‌లకు స్థానిక ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్‌రావు నియామక పత్రాలను అందచేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే నాయకత్వంలో తామంతా పని చేస్తామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అందరి నాయకులతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి భారీ మెజారిటీ రావడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు దుబ్బ యాకయ్య నాయకులను ప్రశ్నిస్తూ కాంగ్రెస్‌లో మాదిగలకు అన్యాయం చేస్తున్నారని, కేవలం మాలలకు ప్రాధాన్యం ఇస్తున్నారని వారి దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం అధిష్టాన నిర్ణయానికి తామంతా కట్టుబడి పని చేస్తామన్నారు. సమావేశంలో నాయకులు తిరుపతి, మహేందర్‌రెడ్డి, మహేందర్, పిన్నింటి అనిల్‌రావు, రాయపురం సాంబయ్య, మార్నేని వెంకటేశ్వర్‌రావు, పాలకుర్తి సారంగపాణి, కొండేటి బాలకృష్ణ, మధుగౌడ్, రవీందర్, భాస్కర్, భీమానాయక్, సునీల్ పాల్గొన్నారు.

యువతి అదృశ్యం



పావని

చెన్నారావుపేట: యువతి అదృశ్యమైన సంఘటన మండలంలోని కందిగడ్డ తండా గ్రామశివారు ఔసుల తండాలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. ఇదే తండాకు చెందిన మూడు పావని శనివారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. వ్యవసాయ పనులకు వెళ్లి తల్లి ఇంటికి వచ్చేసరికి పావని కనిపించలేదు. దీంతో బంధువుల ఇళ్లలో, చుట్టుప్రక్కల గ్రామాల్లో కూతురి ఆచూకీ కోసం వెతికింది. కానీ ఆచూకీ లభించలేదు. దీంతో చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. యువతి తల్లి మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు.

పీఆర్‌టీయూతోనే సమస్యల పరిష్కారం



ఆర్థిక సాయం అందిస్తున్న శ్రీపాల్‌రెడ్డి

నల్లబెల్లి : పీఆర్‌టీయూ టీఎస్‌తోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడిన మేడపల్లి హైస్కూల్ హెచ్ఎం కృష్ణమూర్తి, నల్లబెల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు భిక్షపతిని ఆ సంఘం ప్రతినిధులతో కలిసి ఆదివారం ఆయన పరామర్శించారు. పీఆర్‌టీయూ టీఎస్ నల్లబెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సేకరించిన రూ.1.25 లక్షల ఆర్థిక సాయాన్ని శ్రీపాల్‌రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఉపాధ్యాయుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేసిన మండల శాఖను అభినందించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండీ గఫార్, కరీంనగర్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జాలి రాఘవరెడ్డి, నల్లబెల్లి మండల అధ్యక్షుడు నక్కిరెడ్డి మహేందర్, ప్రధాన కార్యదర్శి ఉడుత రాజేందర్, అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షులు పోలోజు భిక్షపతి, గోనె చంద్రశేఖర్, చిట్టిరెడ్డి తిరుపతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జక్కుల సుభాష్, జిల్లా కార్యదర్శి కందగట్ల నాగరాజు, మండల కార్యదర్శి బానోత్ కృష్ణ, సీనియర్ ఉపాధ్యాయులు పురాం బద్రినాథ్, గుడి కందుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం



గీసుకొండ: పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొమ్మాల ప్రాంతంలో గాదం రవి, అంగోతు అమర్ అక్రమంగా రూ. 8920 విలువైన మద్యంను నిల్వ చేసి అమ్మకానికి సిద్ధమవుతుండడంతో ఆదివారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు వల పన్ని పట్టుకున్నారు. తదుపరి చర్యల నిమిత్తం వారిపై చర్యల కోసం గీసుకొండ పోలీసులకు అప్పగించినట్లు వారు తెలిపారు.

సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

దామెర: కులమతాలకతీతంగా సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్‌విందు అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఒగ్లాపూర్ సైలానిబాబా దర్గాలో ఆదివారం ఆయన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. దర్గా పీఠాధిపతి మహమ్మద్ అబ్దుల్‌హమీద్‌కు ఖర్జూరా తినిపించి ఉపవాసం (రోజా) విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లింలు రంజాన్ మాసాన్ని అత్యంత పవిత్రంగా భావించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని తెలిపారు. రంజాన్ పండుగను ప్రతి ముస్లిం సోదరుడు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు. దర్గా అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాశ్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పొలెపాక శ్రీనివాస్, మండల ప్రధానకార్యదర్శి దుర్శెట్టి భిక్షపతి, సీనియర్ నాయకులు సదిరం పోచయ్య, దామెర శంకర్, యూత్ నాయకుడు సుధాకర్, నాయకులు రాధాకృష్ణ, రాజేందర్, జక్కుల కుమార్, మహేందర్, ప్రేమ్, లింగారెడ్డి, బాబా దర్గా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు ఇవ్వడం సంతోషం



మల్లయ్యకు ఖురాన్ తెలుగు గ్రంథాన్ని బహూకరిస్తున్న ముస్లింలు

వర్ధన్నపేట: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం వర్ధన్నపేట జామా మసీదులో ముస్లింలకు ఆర్‌బి మల్లయ్య ఇఫ్తార్ విందు ఇచ్చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం తనకెంతో సంతోషంతో పాటు తృప్తిని ఇస్తుందన్నారు. అనంతరం ముస్లింలు మల్లయ్యకు పవిత్ర ఖురాన్ తెలుగు అనువాద పుస్తకాన్ని బహూకరించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జామా మసీదు కమిటీ బాధ్యులు, ముస్లింలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఉండొద్దు.. బీజేపీ గెలువొద్దు

- పోచమ్మ కూడబెడితే.. మైసమ్మ మింగిందట..!
- రాష్ట్రం దివాళాకు కేసీఆరే కారణం
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



బాలిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

గీసుకొండ : 'పోచమ్మ కూడబెడితే.. మైసమ్మ మింగిందంటారు.. అదే తీరులో మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం ఎన్నో కోట్ల ఆస్తులు, డబ్బును అక్రమంగా దండుకుని సుభిక్షంగా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేసి మతోన్మాద బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో గెలువకుండా చేయాలి' అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని రాష్ట్ర ఉత్తమ గ్రామపంచాయతీ మరియపురం మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డితో పాటు ఆయన ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం పాల్పడిన అవినీతికి మేడిగడ్డ రిజర్వాయర్ ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోందన్నారు. సాగు,తాగు నీటి కొరతకు స్వయంగా కల్వకుంట్ల కుటుంబం బాధ్యత వహించాలన్నారు. బాలిరెడ్డి సొంత డబ్బుతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు గ్రామాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిపారని, ఆయన కాంగ్రెస్‌లోకి రావడంతో పార్టీ మరింత బలపడుతుందన్నారు. అల్లం బాలిరెడ్డి మాట్లాడుతూ తాను పదవుల కోసం ఆశపడి కాంగ్రెస్‌లో చేరడం లేదని, ఎమ్మెల్యే రేవూరితో కొన్నేళ్లుగా ఉన్న సాన్నిహిత్యంతో పాటు గ్రామ ప్రజల ఐక్యతను, అభివృద్ధిని కాంక్షించేవాడిగా పార్టీలో చేరుతున్నానన్నారు. ఏఐసీసీ సభ్యుడు కత్తి వెంకటస్వామి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీపీ భీమగాని సౌజన్య, ప్రచార కమిటీ స్టేట్ కోర్డినేటర్ ప్రొఫెసర్ గాదె దయాకర్, జిల్లా అధికార ప్రతినిధి రేవూరి శ్రీనివాస్‌రెడ్డి, పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధులు చాడ కొమురారెడ్డి, కొండేటి కొమురారెడ్డి, అల్లం దిలీప్ పాల్గొన్నారు. సంగెం మండలం చింతలపల్లి నుంచి పలువురు పార్టీలో చేరగా నాయకులు మాధవరెడ్డి, రమేశ్, నరహరి, అంజన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



ఖానాపురం: బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాయకులు



దుగ్గొండి: మిత్రుడికి ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

ఖానాపురం: మండలంలోని బుధరావుపేటకు చెందిన ఉబేదుల్లా అనే బాలుడు రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించి బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. మౌలానా, యాకుబ్, జానీ, బాలకృష్ణ, ఖలీల్ ఉన్నారు.

ఆర్థికసాయం

దుగ్గొండి: మండల కేంద్రానికి చెందిన నల్లబెల్లి అనిల్ తల్లి ఇటీవల మృతి చెందింది. అనిల్‌ను పదో తరగతి బ్యాచ్ మిత్రులు ఆదివారం పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం రూ. 13వేల ఆర్థికసాయం అందించారు. పరామర్శించిన వారిలో మడతలపాటి కుమారస్వామి, పుట్టపాక సురేష్, నగేష్, పరమేష్, భానుప్రకాష్, తిరుపతి, సుదర్శన్, యుగంధర్ పాల్గొన్నారు.



రాయపర్తి: చిన్నవీరయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాయపర్తి: మండలంలోని కేశవాపురం గ్రామానికి చెందిన గుజ చిన్నవీరయ్య ఇటీవల మృతిచెందగా ఆదివారం కాంగ్రెస్ నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో తొర్రూరు బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, మాచర్ల ప్రభాకర్, తిరుమల కృష్ణమాచార్యులు, ఉల్లెంగుల నర్సయ్య, మచ్చ నీలయ్య, గుగులోతు శ్రీనివాస్, గుజ సుధాకర్ తదితరులు ఉన్నారు.

పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న నరేష్

ఖానాపురం: మండలంలోని బుధరావుపేటలోని ప్రైవేట్ పాఠశాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏబీఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని బ్రిలియంట్ స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలన్నారు. ప్రైవేట్ పాఠశాల ఆగడాలపై జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేసే ప్రయత్నం చేస్తున్నప్పటికీ పట్టింపులేకుండా వ్యవహరించడం బాధాకరమన్నారు. గిరిజన విద్యార్థులపై కర్కశంగా వ్యవహరించిన ఉపాధ్యాయురాలు, నిర్లక్ష్యం చేసిన ప్రిన్సిపాల్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనిఖెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏబీఎస్ఎఫ్ బాధ్యులు ప్రశాంత్, రవి, చంద్రమౌళి, రవీందర్ పాల్గొన్నారు.

రేవూరిని విమర్శిస్తే గుణపాఠం తప్పదు



మాట్లాడుతున్న భిక్షపతి

పరకాల : నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని విమర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ప్రజలు తరిమికొట్టడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి విమర్శించారు. ఆదివారం తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఏడు సార్లు పోటీ చేసి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి వరంగల్ ఉమ్మడి జిల్లాలోని నర్సంపేటను అభివృద్ధి పథంలో నడిపించి నేడు పరకాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రకాశ్‌రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటన్నారు. నిధుల మంజూరు లేకుండానే అభివృద్ధి పనుల పేరిటమాయమాటలు చెప్పిన చల్లా ధర్మారెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. నిధులు ఉంటే పరకాల చలివాగు చెక్‌డ్యాం, కంఠాత్మకూర్ వంతెనలు ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో చల్లా ధర్మారెడ్డి చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు తెలుపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ, నడికూడ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, బుర్ర దేవేందర్, మాజీ జెడ్పీటీసీ పాడి కల్పనాదేవి, మాజీ ఎంపీపీ ఒంటేరు రాంమూర్తి, నాయకులు పూజారి సాంబయ్య, రాజేశ్వర్‌రావు, గోనాథ్, రమేష్, భాస్కర్, శ్రీశైలం పాల్గొన్నారు.

నాసిరకంగా సీసీ రోడ్ల నిర్మాణం

కొత్తగూడ: ఏజెన్సీ మండలంలో సీసీ రోడ్ల నిర్మాణాలు నాసిరకంగా చేపడుతున్నారని తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి ఆరోపించారు. ఈమేరకు మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కొత్తగూడ, గంగారం మండలాల అభివృద్ధి కోసం భారీగా నిధులు మంజూరు చేసిందన్నారు. అట్టి పనులను కాంట్రాక్టర్లు అధికారులతో కుమ్మక్కై నాసిరకంగా చేస్తున్నారని ఆరోపించారు.